**కథ**

# స్వప్నలోకం

**"మిగతా స్కూళ్లలో కంటే మీ స్కూలులో గార్డెన్, గ్రౌండ్, ప్లే ఐటెమ్స్, ప్లే హాల్ పిల్లలు అట్రాక్ట్ అయ్యేలా ఉన్నాయని మా పాపను జాయిన్ చేశాం. కాని మీ పద్ధతులు ఏ మాత్రం నచ్చట్లేదు" చాలా హార్ష్ కామెంట్. అయినా ఫర్లేదు చిన్నగా నవ్వాను.**

''ముందు మీరు కూర్చోండి'' చిరునవ్వుతో బదులిచ్చాను. ముఖంలోని కోపం తాలూకు భావాల్ని కాస్త కూడా తగ్గించకుండా కూచుంది శ్రావ్య వాళ్ళ మమ్మీ.

''శ్రావ్య చాలా ఏక్టివ్. వెరీ ఇంటెలిజెంట్ గర్ల్. ప్రతి యాక్టివిటీలోను చాలా చురుగ్గా పాల్గొంటూ ఉంటుంది. రికగ్నిషన్ మెమరీ అన్నింటిలో బాగుంది. ఇంకా ప్రాబ్లమేంటండి?'' అడిగాను.

''మా కాంప్లెక్స్‌లో పిల్లలందరూ స్కూలు నుండి రాగానే పాలు తాగి కూచుంటే చీకటిపడేవరకూ రాస్తూనే ఉంటారు. తర్వాత అన్నం తిన్నాక స్లిప్‌టెస్ట్‌కోసం చదువుతూ చాలా రాత్రి పడుకుంటారు. మా శ్రావ్య బుక్స్ మీ దగ్గరే ఉంటాయి. ఇంటికొచ్చాక హోంవర్క్ అంటూ ఏమీ ఉండదు. బొమ్మల్ని ముందరేసుకుని ఆడి ఆడి పడుకుంటుంది. మిగతా పిల్లలందరూ చక్కగా చదువుకుంటుంటే దీని ఈవెనింగ్ టైం అంతా వేస్ట్ అవుతుంది. అది చాలా గొప్పగా చదువుకోవాలని మా ఆశ. ఎంత డబ్బయినా ఖర్చుపెడతాం కాని రేపు పెద్దయ్యాక ఇలాగే లేజీ అయిపోతే ఎలా..?'' ఆమెలో ఏదో అసహనం.

శ్రావ్య ఎల్‌కేజీలో ఉంది. ఆల్ఫాబెట్స్ అన్నీ వచ్చు. వర్డ్స్, నెంబర్స్ అన్నీ స్కూల్లోనే పిల్లలు నేర్చుకుంటుంటారు. గోడల మీది పెయింటింగ్స్‌తో ఆడుకుంటూనే వీక్‌డేస్‌ని స్పెల్లింగ్స్‌తో సహా చెప్పేస్తుంటారు. ఫ్రూట్స్, వెజిటబుల్స్, ఆనిమల్స్ బొమ్మలు ముందరేసుకుని ఆడించేటప్పుడు చదువుకుంటున్నామన్న ఫీలింగ్ వాళ్లకి తెలియకుండానే చూడగానే గుర్తుపట్టి చెప్పేస్తుంటారు. ఆ లేతకండారలకి స్ట్రెయిన్ లేకుండా రోజు ఓ అరగంట కాపీ రైటింగ్‌లో, నోట్‌బుక్‌లో దగ్గరుండి మేమే రాయిస్తాం. అదే స్ట్రెయిన్ ఇంకా ఇంటికి ఇవ్వాల్సిన అవసరంలేదు.

వాళ్ళ పాప రాసి రాసి పడిపోతుంటే పక్కన కూచొని ఆ సీన్ చూసి ఎంతగా మురిసిపోవాలని కలలుకన్నదో... అందుకే మాపై అంత కోపం.

''చూడండి. కిండర్‌గార్టెన్ స్కూల్లో పిల్లలకు జ్ఞానాన్ని అందించడానికి శారీరకంగా, మానసికంగా వారిని హింసించకూడదనేది మా లక్ష్యం. వారి బాల్యాన్ని మేమూ ఎంజాయ్ చేస్తూ వాళ్లతో ఆడుతూనే వారిని చదివిస్తాం. అటు పడుతూ, ఇటు పడుతూ చేతులు విదిలించుకుంటూ ఒక్కో వర్డ్‌ని పదేసిసార్లు రాసి అయిపోయిందనిపించుకోవడంలో ప్రయోజనం ఉందా? ఇలా పది పదాలు హోంవర్క్‌గా ఇస్తే మొత్తం వంద పదాలు రాయాలి. ఇలా సిక్స్ సబ్జెక్ట్స్ హోంవర్క్. పసిపిల్లలే కాదు మనం కూచుని రాసినా మనవల్ల కాదు. నిజానికి ఆ మొక్కుబడి రాతవల్ల ఫలితమేమీ ఉండదు. స్కూల్‌లో ఉన్న టైం వేస్ట్ కాకుండా ప్రతి పీరియడ్‌లో వాళ్ళకి కొత్త కొత్త విషయాల్ని అందించగలుగుతూ ఆసక్తిగా వారికి వివరిస్తూ ప్రతి ఒక్కరూ ఇంట్రెస్ట్‌గా పాల్గొనేలా, నేర్చుకోగలిగేలా ఉంటే స్కూల్ టైం చాలు. సాయంత్రాలు పిల్లలకి కావాలి. వారేదైనా స్వేచ్ఛగా ఆడుకోగలగాలి. స్వేచ్ఛగా ఎంజాయ్ చేయగలగాలి.

ముఖ్యంగా మీ పేరెంట్స్‌లో ఇంత క్రూరత్వం ఎందుకు? పిల్లలు పుస్తకాల ముందు ఇరవై నాలుగ్గంటలు ఎంగేజ్ కాగలగాలి. ఎందుకంటే మీ షాపింగ్స్‌కి, ముచ్చట్లకీ, రిలాక్స్‌కీ వాళ్ళు అడ్డురావద్దు కదా. పుస్తకాల ముందు కదలకుండా కూచోబెట్టగలిగే స్కూల్, ఎక్కువ పుస్తకాలుండే స్కూలు, అసలు సెలవీయని స్కూలు మాత్రమే మీ దృష్టిలో ఎక్కువ చదువుచెప్పే స్కూలు చాలా గొప్ప స్కూలు. మంచి క్రమశిక్షణతో కూడిన స్కూలు. సాయంత్రాలు పిల్లల్ని ఆడుకోనివ్వండి అనే స్కూలు మీ కొలమానం ప్రకారం ఆర్డినరీ స్కూలు. మంచి శిక్షణ ఇవ్వలేని స్కూలు.

ఒకసారి ఎల్‌కెజీ బుక్ తీసి చూడండి. మీ అమ్మాయి ఎంత బాగా చదువుతుందో. మీకు టైం ఉంటే సాయంత్రం మీ పాపతో గడపండి. తనతో మీరు ఆడుతుంటే ఆరోజు స్కూలులో చూపించిన, చెప్పిన విషయాల్ని మీకు చెబుతూ ఉంటుంది. వాటిని ఆసక్తిగా వింటూ మీరు వాటి గురించి మాట్లాడండి.

స్కూలులో ఆరోజు వెజిటబుల్స్ గూర్చి చెప్పారనుకోండి. మీరు ఇంట్లో కూడా చూపించండి. పేపర్‌లోని ఆల్ఫాబెట్స్‌ని పాప గుర్తుపట్టే ఆట ఆడండి. చెప్పిన ప్రతిసారి క్లాప్స్ కొట్టి ఆశ్చర్యపోయినట్లు ఆనందపడండి. మిమ్మల్ని సంతోషపెట్టానన్న రిలాక్సేషన్ పాప మైండ్‌లో రివిజన్ అవుతుంది. కాని భారం కాదు. సాయంత్రాలు టీవీ సీరియళ్ళ ముందు శిలాప్రతిమల్లా కూచుండే బదులు పిల్లలతో గడపండి. మీ పాప అన్నిరకాలుగా చాలా షార్ప్‌గా ఉంది. రిజల్ట్ కూడా మంచిగానే ఉంది. కాని పాప ఆడుకునే సమయాన్ని టైం వేస్ట్‌గా భావించే మీ క్రూరత్వమే బాగాలేదు''

ఆమె ఐడియాలజీని జీర్ణం చేసుకోలేక కావచ్చు.. చివరకొచ్చేసరికి నేనూ హార్ష్‌గానే ముగించా.

''ఆ...అదికాదండి. చదువు విషయంలో ఏం ప్రాబ్లం లేదు. ఎక్కడ ఏ ఆల్ఫాబెట్నైనా మిస్ కాకుండా కర్రెక్ట్‌గా గుర్తుపడుతుంది. స్కూల్‌లో నేర్చుకున్నవాటిని భలే గుర్తుంచుకుంటుంది. స్పష్టంగా చెబుతుంది. చాలా సంతోషంగా అన్పిస్తుంటుంది. కాని మిగతా పిల్లల్ని చూస్తూంటేనే అంతగా చదువుతున్నారని, వాళ్లింకా ముందుకు పోతారేమోనని నాకే కాస్త భయమేసి వచ్చా'' అంది కాస్త తగ్గి.


''ఎప్పుడూ కూడా కంపేరిజన్‌తో పరుగుపందెంలో పిల్లల్ని నించోబెట్టి ఒత్తిడికి గురిచేయకండి. వాళ్లతో ఆడండి. ఎప్పుడో తీరిక దొరికినప్పుడు కాకుండా వాళ్ళ భావాల్ని ఎప్పుడూ పంచుకుంటూ వారికి అందుబాటులో ఉండండి. ఇప్పటికే వాళ్లకి చందమామ కథలు వినడం, వర్షంలో తడవడం , వాననీళ్లలో పడవలు వేసుకుని ఎగరడం, మట్టితో గూళ్ళు చేసుకోవడం, చెట్లకింద ఆడుతూ తిరగడం...ఏ ఆనందపు స్పర్శలు తెలియవు. అలాంటప్పుడు ఇంకా పంజరాల్లో వాళ్ళని బంధిస్తే వారి చిన్నారి బాల్యం వారికే అనుభూతిని మిగల్చదు'' నా గొంతులోని ఆర్ద్రత ఆమెకి అర్థంకాలేదు.

కాకపోతే పాపకు గొప్పగానే చదువొస్తుందన్న ఉపరితల స్పర్శ మాత్రమే ఆమెకి తగిలింది. దాని లోతులు చూడగలిగే ఓపిక ఆమె దగ్గర లేనట్లుంది. అందుకే తాత్కాలికంగానే కావచ్చు కాని కాస్త సంతృప్తికరంగానే లేచి వెళ్లింది.

వెళ్ళేటప్పుడు మళ్ళీ చెప్పింది- ''మా పాపను మాత్రం బాగా చూసుకోవాలి. అవసరమైతే ఇంకో గంట ఉంచుకున్నా ఫర్లేదు. ఎక్స్‌ట్రా మనీ పే చేస్తాం. కాని బాగా చెప్పండి''

ఎగ్జామ్స్ వచ్చాయంటే చాలు విపరీతమైన టెన్షన్ వాతావరణం. ఎగ్జామ్స్‌లో ఏదైనా మిస్టేక్ చేస్తే

రేమో, తొందరపడి ఏదైనా బిట్ వదిలేస్తారమో నని స్కూల్‌కి చేరుకునేవరకూ జాగ్రత్తలు చెబుతూ భయపడే తల్లిదండ్రులు, వాళ్లకెన్ని సమస్యలున్నా వారి ఫీలింగ్స్‌కి ఎక్కువ బాధ్యత వహించేది పిల్లల రిజల్టే. పిల్లలకు మంచి ర్యాంక్ రాకపోతే మొహమెత్తుకోలేకపోతున్నా మని సిగ్గుతో చితికిపోతూ హింసించేవాళ్ళు కొంతమంది. వాళ్ళ పిల్లలు బాగా చదివితే చదవని పిల్లల్నంతా ఎందుకూ పనికిరానివాళ్లలా అవమానిస్తూ బాధించేవాళ్ళు కొంత మంది.



తమ ఇంక్రిమెంట్స్‌కి రిజల్ట్‌కి ఉన్న సంబంధంతో మేనేజ్‌మెంట్‌ని ఇంప్రెస్ చేయడానికి, పిల్లల వ్యత్యాసాలు, ఫిజికల్ వీక్‌నెస్‌లు, మెంటాలిటీ ఏ మాత్రం పట్టించుకోకుండా వివిధ రకాల పనిష్మెంట్స్‌తో కఠినంగా హింసిస్తూ బట్టీపట్టేస్తూ చదివించే టీచర్లు.

ప్రోగ్రెస్ ఇచ్చేరోజు ఏ ర్యాంక్ వచ్చిందోనన్న ఆదుర్దాతో వేగంగా కొట్టుకునే చిన్నారుల చిన్ని గుండెలు. పుస్తకాల బరువుతో వేళ్ళాడే చిన్ని మెడలు. వెన్ను, నడుంనొప్పితో వంగిపోయే వీపు. హోంవర్క్ కాపీ చేసి చేసి లాగే చిన్నిచేతులు. లంచ్‌బాక్స్‌లోని చల్లటి కొద్ది టిఫిన్‌తో శక్తిలేక అలసిపోయి నీరసపడే చిన్ని శరీరాలు.

ఆటో వచ్చిందని ఆయా చెప్పగానే బీరువా లాక్ చేసి బ్యాగ్ వేసుకుని లేచా.

''రేపు సెకండ్ శాటర్‌డే హాలిడేనా'' అంటూ వచ్చింది మా ఫ్రెండ్ రాణి. వాళ్ళ ఇద్దరు బాబులు మా దగ్గరే ఉన్నారు.

''అవునూ..ఏం?'' నవ్వుతూ అడిగా.

''ఏ ప్రయివేట్ స్కూల్ అయినా సెకండ్ సాటర్‌డే హాలిడే ఇస్తున్నారా? రేపు ఎల్లుండి రెండు రోజులు పిల్లలు ఇంట్లో ఉంటే ఏమైనా ఉందా? ఆ అల్లరి భరించడం నావల్లకాదు. అయినా నాకు దొరికిన హాలిడే కూడా రిలీఫ్ లేకుండా ఇలా పిల్లల్ని చూసుకోవడానికే వెచ్చిస్తే ఇంక మీకెందుకు ఫీజు. అదేదో ఆమాత్రం చదువు మేం చెప్పుకోలేమా. సెకండ్ సాటర్‌డే స్కూలుండాలి''

ఫ్రెండవడం వల్ల ఆదేశించినట్లుగా చెప్తుంది. పిల్లల్ని ఇరవై నాలుగ్గంటలూ స్కూల్లో ఉంచితే తప్ప దాన్ని సంతృప్తిపరచలేం. రాణి గవర్నమెంట్ టీచర్. ఒక్క హాలిడే ఏదైనా ఎక్స్‌ట్రావర్క్ చేయమంటే ఏడుస్తుంది. వారానికి మూడురోజులు అదీ గంట లేటుగా వెళ్ళి గంట ముందుగా వచ్చేస్తుంది.

కనీసం స్కూల్‌లో ఉన్నంతసేపైనా వాళ్లకేదైనా చదువు చెబితే బాగుండు.. ఊళ్ళలో పెరిగే పిల్లల మైండ్‌కి ఏమీ ఎక్కదని వాళ్ళు బండలని, మొద్దులని, వాళ్ళకేమొస్తుందని, చదివి ఏం ఉద్ధరిస్తార్లే అని అనుకుంటూ ఉండడమే తప్ప చదువు చెప్పాలన్న ధ్యాస మాత్రం దానికి అసలు రాదు. ఇంకా టైం వేస్ట్ చేయకుండా చీరలు తీసుకెళ్ళి డిజైన్స్ కుట్టుకుంటుంటానని గర్వపడుతుంటుంది. గ్రామీణ వాతావరణంలోని పిల్లలు పిల్లలు కాదా? వారి బాల్యాన్ని విజ్ఞానవంతం చేయాల్సిన బాధ్యత లేదా? స్వంత పనులు చేసుకుంటూ ఫ్రీగా గవర్నమెంట్ సొమ్ము తినడం ఎంత హీనం.

మన పిల్లలపట్ల ఉన్న శ్రద్ధ స్కూలులో పిల్లల పట్ల కొద్దిగా కూడా లేకపోవడం ఎంత అమానుషం. అయినా ఎక్కువసార్లు స్కూలు ఎగ్గొట్టగలగడం తన ప్రతిభగా, తెలివితేటలకు నిదర్శనంగా చూపెట్టే దాని ధోరణి మార్చాలని చాలా సార్లు దాంతో గొడవపడ్డా. దాని మెంటాలిటీ మార్చలేక ఇంక ఆ టాపిక్ వదిలేసా.

రాణి ఇద్దరు బాబులకి ఏజ్ గ్యాప్ తక్కువవడం వలన కాస్త అల్లరి స్థాయి ఎక్కువగానే ఉంటుంది. అందుకే పిల్లలు ఇంట్లో ఉంటారంటే భరించలేనంత హడలిపోతుంటుంది. ఓపిక లేక ఒక్కోసారి రూంలో పడేసి లాక్ చేస్తుంటుంది. అయినా ఏదో ఒకటి పగుల గొట్టడం, దెబ్బలు తగిలించుకోవడం జరుగుతూనే ఉంటాయి. పిల్లలు స్కూలుకెళితే టెన్షన్ తగ్గి రిలీఫ్‌గా ఉంటుందంటుంది.

''అయినా రాణీ, టీవీ కాస్త పగులగొట్టవా, చూడాలని ఉంది అంటే నువ్వు పగులగొడతావా? దాని విలువ నీకు తెలుసు. వాళ్ళు పిల్లలు ఈ విలువని తెలియని వయసు. అల్లరి వాళ్ల హక్కు. వేస్ట్ చేయడం, గొడవలు పడడం బాల్యంలోని సహజగుణాలు. రేపు నీ పిల్లలిద్దరూ ఇరవై ఏళ్ళ వాళ్ళయ్యాక అల్లరి చేయం

**నూగూరి నాగజ్యోతి**

డిరా అంటే వాళ్ళు చేస్తారా? అస్సలు చేయరు. ఏ వయసులో ఎలా ఉండాలో అలాగే ఉంటారు. అల్లావుద్దీన్ అద్భుతదీపమొకటి సంపాదించి హాంఫట్ వీళ్ళిద్దరూ క్షణాల్లో పెద్దగా అయిపోవాలి అంటే నీ సమస్య తీరుతుందేమో. చిన్నప్పుడు నీ అల్లరిస్థాయి నీకూ తెలుసుగా. అయినా మీ అమ్మ ముద్దుగానే భరించిందిగా.

పిల్లల అల్లరిని చాలా సహజమైన విషయంగా తీసుకో. అతిగా హైరానాపడి టెన్షన్ పడి నీరసపడిపోకు. వాళ్ళ అల్లరికి సరిపడే ఆటలు ఆడించు. సూదిని మూటగట్టాలనే వ్యర్థప్రయత్నం మాని కాస్త ఓపిక చేసుకుని ఓపెన్ ప్లేస్‌కి లేదా గ్రౌండ్‌కి తీసుకెళ్ళి అలసిపోయేలా స్వేచ్ఛగా వాళ్లని ఆడుకోనివ్వండి. పజిల్స్ లాంటి మెదడుకి పదును పని కల్పించే క్రియేటివిటీ గేమ్స్‌తో ఆడించండి. అందరు పిల్లలూ ఒకేలా ఉండరు. అల్లరి చేయని కొంతమంది పిల్లలతో పోలుస్తూ ఊరికే నెగటివ్‌గా తిడుతూ, కొడుతూ సాధించేదేమీలేదు. వాళ్లకి సరిపోయే స్టయిల్‌లో నువ్వు మారిపోయి అలా అలవాటుచేసుకో.

అయినా మాకు పిల్లలింట్లో వద్దు అనే మీలాంటి వారిని దృష్టిలో పెట్టుకుని నెక్స్ట్ సెకండ్ సాటర్‌డే నుండి మా పిల్లల్ని మేమే ఉంచుకుని స్టూడెంట్ వర్క్‌షాప్ కండక్ట్ చేసుకుని వాళ్ళలోని సృజనాత్మకతని పెంచుకునే పరిస్థితులు కల్పించాలని, మీ దగ్గర తన్నులు తింటూ ఉండే బదులు మా దగ్గర వారిని పెట్టుకోవడమే మంచిదని ఈ క్షణమే నిర్ణయించుకున్నా. సరేనా'' ముగించకముందే హమ్మయ్య అంటూ రిలీఫ్‌గా పిల్లల్ని తీసుకుని బయలుదేరింది.

ఆటోలో కూర్చోగానే విష్ చేసారు వేరే స్కూల్ పిల్లలు. మా కాలనీ చుట్టుపక్కల పిల్లలే వాళ్లంతా. ఒక్క సెకనులోనే గుర్తించా ఆటోలో నిఖిల్ లేడని. నిఖిల్...సొట్టలుపడే బుగ్గలు, లేత నీలిరంగు కనుపాపలు. మెరిసే జుట్టు చలాకీగా భలే ముద్దొస్తాడు. పెదాలు బిగించి నవ్వే ఆ గమ్మత్తైన నవ్వులో ప్రపంచంలోని అందాన్నంతా బందీ చేసుకున్నట్లుగా ఉంటాడు. నిఖిల్ మాట్లాడుతున్నంతసేపు ఆ రెండు కళ్ళని గుండ్రంగా తిప్పుతూ, చాలా ఆకర్షణీయంగా చూస్తూ కూచుండాలన్పించేలా ఉంటాడు.

''నిఖిల్ ఏడీ?'' కార్తీక్‌ని అడిగా.

''మార్నింగ్ మీరు మాతో ఆటోలో రాలేదుగా. అందుకే మీకు తెలీలేదు కదూ. మేడమ్ ఈరోజు ప్రొద్దున్న నిఖిల్ వాళ్లింట్లో బంగ్లాపై నుండి దూకాడంట. హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. కాలు విరిగిందంట'' కార్తీక్ మాటలు, నిఖిల్ చిన్ని నవ్వు మొహం, కల్సిపోతూ తల తిరిగిపోతుంటే చాలా షాకింగ్‌గా అన్పించింది. అస్సలేం మాట్లాడలేకపోతున్నా.

''ఏ హాస్పిటల్?'' అని మాత్రం అడగగలిగా.

ప్రతిమ హాస్పిటల్ అని చెప్పారు. పిల్లలు ఆటో దిగగానే ఇంటి సందు చివరనే ఉన్నా సెల్‌తో ఇంట్లో విషయం చెప్పి ఆటోని హాస్పిటల్‌కి తీసుకెళ్ళమని చెప్పా.

ఒక్క సెకను కూడా లేట్ చేయాలన్పించట్లేదు. ఆదుర్దా... నిఖిల్‌ని చూడాలని.

బెడ్ మీద నిఖిల్. చాలా అసహాయంగా బెడ్‌కతుక్కుని. బ్యాండేజీ కాలుతో, నీరసంగా, లోతుకుపోయిన కళ్లతో... కళ్ళల్లో నీళ్ళు పొంగుకొస్తు



## నో ఎంట్రీ!

**టాబూ సినిమాలంటే అందరికీ ఆసక్తే. మొన్నటికి మొన్న వచ్చిన 'హవా'లో ఆమె సెక్సప్పీల్ అందర్నీ అలరించింది. బోనీకపూర్ నిర్మాతగా అనీజ్ బాజ్మీ దర్శకత్వం వహిస్తున్న 'నో ఎంట్రీ' సినిమాలో నటించే అవకాశం ఆమెకి కలిగినా చివరికి ఏం జరిగిందో గానీ ఆమెని తప్పించి ఆమె స్థానంలో లారాదత్తాని సెలెక్ట్ చేసుకున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ ఇప్పుడు దక్షిణాఫ్రికాలో జరుగుతోంది. అనిల్ కపూర్, సల్మాన్‌ఖాన్, ఫర్దీన్‌ఖాన్, బిపాషాబసు ఈ చిత్రంలో నటిస్తుండడం విశేషం. లారాకి ముందు టాబూని ఎంచుకున్నా చివరికిలా జరిగింది. అయితే దర్శకుడు మాత్రం టాబూ కాల్షీట్లు ఇవ్వలేకపోయిందని చెబుతున్నాడు. అసలు సంగతి ఏమిటో కొన్నాళ్ళాగితే గానీ తెలియదు.**

న్నాయి.

నిఖిల్ వాళ్ళ మమ్మీ వెక్కి-వెక్కి ఏడుస్తోంది. ఆమెని ఓదార్చలేక బాధని తట్టుకోలేక కళ్ళు తుడుచుకుంటూ వాళ్ళ డాడీ చాలా ఆందోళనగా ఉన్నాడు. వాళ్ళని చూస్తే చాలా జాలేసింది. మా వెనుక కాలనీలో ఉంటారు. బాగా శ్రద్ధగానే చూసుకుంటారు.

మెల్లిగా కుర్చీని బెడ్‌కి దగ్గరగా జరుపుకున్నా.

''వాడు బాగుపడాలని మందలించామే కానీ ఇలా చేస్తాడనుకోలేదు'' ఎవరో వచ్చిన బంధువులతో చెబుతూ ఏడుస్తున్న వాళ్ళ మమ్మీ ఏడుపు వినిపిస్తోంది.

''ఏమయింది నిఖిల్ ఎందుకిలా చేశావ్?'' నిఖిల్ చేతిని తాకుతూ అడిగా.

నా వైపే చూస్తున్న నిఖిల్ కళ్ళల్లో ఎన్నో ఫీలింగ్స్.

''మొన్న యూనిట్‌లో ఇంగ్లీషు సిలబస్ మొత్తం చదవలేకపోయా. ఇంగ్లీష్‌లో మార్కులు తక్కువ రావడం వల్ల ఫిఫ్త్ లోపున ఉండే ర్యాంక్ టెంత్‌కి వెళ్ళింది. మమ్మీ, డాడీ చాలా తిట్టారు. అదేరోజు పిన్నివాళ్ళ కూతురు సోనీ బర్త్‌డే ఉండడంతో అక్కడికి వెళ్ళాం. అక్కడ తాతయ్య, మామయ్య, బాబాయి, ఆంటీ వాళ్ళందరూ కలిసారు. ఎవరైనా అడిగే మొదటి ప్రశ్న ఎలా ఉన్నావని కాదు 'నువ్వే ర్యాంక్ తెచ్చుకున్నావురా?' అని. చెప్పగానే షేమ్. ఇలా తెచ్చుకుంటే ఎలా వేస్ట్‌రా. బాగా చదవాలని కోప్పడ్డారు. బాబాయి కొడుకు విక్కీకి ఫస్ట్ ర్యాంక్ వచ్చిందని, వాడిని చూసి బుద్ధి తెచ్చుకోమని తిట్టారు. విక్కీ కొత్త డ్రెస్‌పై కూడా ఫస్ట్ ఇన్ క్లాస్ బ్యాడ్జి పెట్టుకుని తిరిగాడు.

మమ్మీ, డాడీ అక్కడి అవమానాన్ని ఇంటికి రాగానే నాపై చూపారు. సిగ్గులేకుండా టెంత్ ర్యాంక్ అని చెప్పడమెందుకు కనీసం సెకండ్ ర్యాంక్ అని అబద్ధమైనా చెప్పి చావొచ్చుగా అని మమ్మీ కొట్టింది. డాడీనేమో నీ వల్ల. మా మొహాలు నల్లమొహాలయ్యాయని ఇట్లాంటి కొడుకు ఉండేకంటే లేకుండా ఉంటేనే బాగుండునని, వేస్ట్ లైఫ్ అని బెల్ట్‌తో బాగా కొట్టాడు.

రాత్రంతా నిద్రపోలేదు. బాగా ఏడ్చా. ఎంత ఏడ్చినా ఇంకా ఇంకా ఏడుపొచ్చింది. మమ్మీకి, డాడీకి చెడ్డపేరు తెచ్చేవాడిగా బ్రతికేకంటే చచ్చిపోవాలనిపించింది. అందుకే బంగ్లా పైకెక్కి క్రింద పడ్డా. కాని చచ్చిపోలేదు. కాలు విరిగిందట'' ఆ నీలిరంగు అందమైన కళ్ళ నిండా నీళ్ళు.

నాకు తెలియకుండానే నా కళ్ళల్లోని నీళ్ళు కారిపోతూ ఉన్నాయి. ఏం చేయాలో, ఎలా మాట్లాడాలో, ఏమని ఓదార్చాలో తెలియక లేచి నించున్నా.

''వాడు లేనిదే మేం బ్రతుకుతామా. మీరే చెప్పండి. వాడు మా ప్రాణం. మేం ఏం సాధించినా వాడి కోసమేగా. వాడే లేకుండా మేమెలా ఉంటామనుకున్నాడు. ఇంత చిన్నమనసులో అంత పెద్ద ఆలోచనా? మా ప్రేమంతా వాడి మీదే పెట్టుకుని బ్రతుకుతున్నాం. వాడు కుంటివాడుగా మా ముందు తిరుగుతుంటే అసలు ఎలా చూడగలం. గుండె మొత్తం చేయి పెట్టి కెలికినంత హింసగా ఉంది. అయ్యో దేవుడా మా బాబు. మా ప్రాణం'' వాళ్ళ మమ్మీ ఏడుస్తూనే తలకొట్టుకుంటోంది. నిస్సత్తువగా ఎటో చూస్తూ కూర్చున్నాడు వాళ్ళ డాడీ.

మళ్ళీ జాలేసింది వాళ్ళని చూస్తే.

ఆ తల్లిదండ్రుల ప్రేమ, ఆప్యాయతలు ఎంత గొప్పవైనా ఆ అబ్బాయిని చేరలేకపోయాయి.

పరుగుపందెపు గ్రౌండ్‌లో నించున్న పిల్లలను కుదిపేస్తున్న, కదిపేస్తున్న ఒత్తిళ్ళు ఎన్నో, ఎన్నెన్నో. పరిసరాల నుండి, తల్లిదండ్రుల నుండి వచ్చే ఒత్తిడుల తాకిడికి నలిగిపోతున్న చిన్నారుల బాల్యం.

మౌనంగా బయటకు నడిచి కాలనీ పేరు చెప్పి ఆటోలో కూర్చున్నా. తల తిరుగుతోంది. కళ్ళు మూసుకున్నా. ఏదో లోకంలోకి వెళ్తున్నా. ఏదో స్వప్నలోకం. అక్కడ చందమామ నిండుగా వెన్నెలని నింపి నవ్వుతున్నాడు. చుట్టూ గోగుపూలు పరచుకున్న పచ్చటి పచ్చిక..ఇసుకకుప్పలు... నీ ళ ˘ ృ s ా ల ు వలు..అందం...ఆనందం...ప్రశాంతం..అక్కడికే అక్కడికే వెళ్తున్నా. రాత్రికి రాత్రే అందరిళ్ళల్లో పిల్లల్ని దొంగిలించుకుని, ప్రపంచంలోని చిన్నారులనందరినీ తీసుకుని పారిపోతున్నా.

దేవుడు నాకు వేలవేల చేతుల్ని ప్రసాదిస్తున్నాడు. పిల్లలందర్నీ తీసుకుని స్వప్నలోకంలోకి దూసుకెళ్తున్నా. ఏ టెన్షన్లూ, వత్తిళ్ళు, పోటీలు లేని మృదువైన ప్రపంచం. కేరింతలు, కేకలు, అల్లరితో పిల్లలంతా ఎగురుతున్నారు. స్వేచ్ఛగా పరిగెత్తుతున్నారు. ముఖాలనిండా ఆనందం, హాయి, అలసట, టెన్షన్ లేని నవ్వులు. నవ్వులే నవ్వులు. సంబరాలతో వెలిగిపోతోన్న సంతోష సామ్రాజ్యం. చిన్నిచిన్ని కళ్ళు. చిట్టి ఫ్రాకులు, నిక్కర్లు డ్యాన్సులు చేస్తున్నాయి. పాటలు పాడుతున్నాయి. ఎర్రటి లేత పెదవులనిండా ఆనందపు మెరుపు. ఏ నిర్దేశాలు లేని ఆటలు. వారి సౌకుమార్యం, లాలిత్యం, సున్నితత్వపు సుగంధాలతో నిండిన లోకంలో ఉత్తేజంగా, ఉద్వేగంగా ఎగురుతున్న చిట్టిచిట్టి పాదాలు.

మధురం...మృదుమధురం...మనోహరం...అద్భుతం..లోకం నిండా ఆవహించుకున్న ఉత్సాహం. వింత పరిమళంతో ఉంది.ఆటో ఆగింది. కాని కళ్ళు తెరవాలనిపించడం లేదు.

★

## కరీనా స్నేహం

**సినీరంగంలో ఎవరి మధ్య స్నేహం ఉంటుందో, ఎవరి మధ్య ఎప్పుడు శతృత్వం పుడుతుందో ఎవ్వరికీ తెలియదు. అలాంటిది ఈమధ్య కరీనా, రాణిమధ్య ఫ్రెండ్షిప్ ఉందని ప్రచారం జరిగింది. ఆ విషయాన్నే కరీనాని అడిగితే 'ఫ్రెండ్షిప్ పుట్టడానికి ఇదేం ప్లేగ్రౌండ్ కాదు. నాతో స్నేహం చేసి ఆ తరువాత నన్ను మోసగించిన వారు చాలామంది ఉన్నారు. కాబట్టి ఎవరితోనైనా చెట్టాపట్టాలేసుకు తిరిగేముందు గతస్మృతుల్ని గుర్తుకుతెచ్చుకుంటాను' అంటోంది కరీనా. రాణితో స్నేహం మాటొస్తే ఆమెతో ఫ్రెండ్షిప్ లేదు. అయితే ఆమె మంచి నటి. నన్నో సోదరిలా ట్రీట్ చేస్తుంది. అంతకుమించి నన్ను అడగొద్దు' అని తప్పించుకుంటోంది.**

